క్లుప్తంగా

నేర నియంత్రణలో జె.ఆర్.పురం ఎస్సై ప్రతిభ



పురస్కారం అందుకుంటున్న ఎస్సై రాజేష్

రణస్థలం: జె.ఆర్.పురం పోలీస్ స్టేషన్ పరిధిలో నేర పరిశోధన, నియంత్రణలో విశేషంగా కృషి చేసినందుకు గాను ఎస్సై జి.రాజేష్ శనివారం ఎస్పీ రాధిక చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్, ప్రమాదాల నివారణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు పరిష్కరించినందుకు ఈ పురస్కారం అందుకున్నట్లు తెలిపారు.

ప్రతిభావంతులకు పురస్కారాలు



లావేరు: విద్యార్థినికి ప్రశంసాపత్రం అందజేస్తున్న కేజీబీవీ ప్రిన్సిపాల్ సుధ



ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలి విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్న దృశ్యం

లావేరు: పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు పేరిట శనివారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో నగదు పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.సుధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జి.సిగడాం: స్థానిక కేజీబీవీలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, పార్టీ మండల అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, ఎంఈఓ అరసాడ రవి ఆధ్వర్యంలో నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉషారత్నంకుమారి, నాయకులు ఎం.నారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.



జి.సిగడాం:కేజీబీవీ విద్యార్థులను సత్కరిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఝాన్సీ, గుణవర్ధని, సమీరాలకు నాయకులు బల్లాడ జనార్దనరెడ్డి, హెచ్‌ఎం పద్మాకుమారి నగదు పురస్కారాలు అందజేశారు.

సుందరంగా జగనన్న కాలనీలు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీపీ గొండు రఘురామ్

గార: మండలంలో ప్రతి పంచాయతీలో కొత్తగా జగనన్న కాలనీలు ఏర్పాటవుతున్నాయని, ఆ ప్రాంతం సుందరంగా మారడం సంతోషంగా ఉందని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. కొర్ని గ్రామంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ ఇళ్లను శనివారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఉచిత విద్యుత్, రోడ్డు, కాలువలు తదితర మౌలిక సదుపాయాలతో కాలనీ నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పీస గోపి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

నవరత్నాలుతో పేదల బతుకుల్లో మార్పు



మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలు అమలుతో పేదల బతుకులు మారాయని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. పెద్దకొంగరాంలో శనివారం పల్లెపల్లెకు ఎంపీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకొంగరాం గ్రామం స్వయం సహాయ సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 5.55 కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మాడుగుల మురళీధర్‌బాబా, నాయకులు బెండు రామారావు, బగ్గు రాజారావు, నక్క కృష్ణమూర్తి, మూగి శ్రీరాములు, బొడ్డేపల్లి సుధాకర్, గుండ రవి, సర్పంచ్ గుండ భాగ్యశ్రీ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..



జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ

లావేరు: మురపాక పీబీనగర్ కాలనీలోని కేజీబీవీలో బాలికలకు జగనన్న విద్యాకానుక కిట్లను శనివారం ప్రిన్సిపాల్ బి.సుధ, ఉప సర్పంచ్ వడ్డి సూర్యకుమార్, పీఎంసీ చైర్మన్ ఎం.రాధ, డి.షణ్ముఖ, నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు తేనేల సురేష్‌కుమార్, పెయ్యల లక్ష్మణరావు, తేనేల విద్యాసాగర్, కోటి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

జి.సిగడాం: గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని సంతవురిటి పంచాయతీ సర్పంచ్ బుడారి లక్ష్మణరావు అన్నారు. గ్రామంలోని ఆర్‌బీకే, ఎస్సీ, మాదిగవాడలో పాడైన బోర్లకు శనివారం మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో కార్యదర్శి హిమబిందు పాల్గొన్నారు.

గెడ్డకంచరాంలో వైద్య శిబిరం

జి.సిగడాం: ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉపాధి పనులకు వెళ్తున్న వేతనదారులంతా ఓఆర్ఎస్ ద్రావణాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని గెడ్డకంచరాం ఎంఎల్‌హెచ్‌పీ మగ్గి గోల్డ్ అన్నారు. శనివారం గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఫ్యామిలీ డాక్టర్ సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం జయలక్ష్మి, ఆశా కార్యకర్తలు రేణుక, సూర్యప్రభ, పద్మ సిబ్బంది పాల్గొన్నారు.